www.khaleelidea.webnode.com

# ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్

## (ఆంధ్ర ప్రదేశ్ పభుత్వ ట్రస్ట్)

శ్రీ కే. ధనంజయ రెడ్డి ఐ.ఏ.ఎస్.,
ముఖ్య కార్య నిర్వహణాధికారి.

శ్రీ ఏ. నర్సిరెడ్డి గారికి,
అధ్యక్షులు, ఆం.ప్ర.ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్,
చెన్నుపాటి భవన్, గగన్ మహల్,
రోడ్ నం.7, దోమలగూడ,
హైదరాబాద్, 500029, 9490300678
9490300570

**లేఖ నం.6380 / ఇ.హెచ్.ఎస్./2013 తేది 10-12-2013.**

ఆర్యా,

విషయం: ఉద్యోగుల ఆరోగ్య పథకం – కొన్ని అంశాలపై సందేహాలు – వాటిపై వివరణ.

సూచిక: మీ లేఖ నం.146/2003, తేది 04-12-2013.

...

పై సూచికలోని లేఖలో మీరు వెలిబుచ్చిన సందేహాలకు సమాధానాలను ఇందువెంట జతచేయడమైనది. ఉద్యోగుల ఆరోగ్య పథకం కు సంబంధించిన వెబ్ సైట్ (www.ehf.gov.in) లోని 'తరచు అడిగే ప్రశ్నలు' అనే శీర్షిక లో ఈ సమాధాలను అందరి ఉపయోగార్థమై ఉంచడం కూడా జరగుతుంది.

భవదీయ

ధనంజయ 10/12/13
ముఖ్య కార్య నిర్వహణాధికారి

ప్రతులు:

- వైద్య ఆరోగ్య, కుటుంబ శాఖ ముఖ్య కార్యదర్శి గారికి, 'ఎల్' బ్లాక్, ఆంధ్ర ప్రదేశ్ సచివాలయం, హైదరాబాద్.
- జనరల్ మేనేజర్, (ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్), ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ (అవసరమైన చర్యనిమిత్తం).

www.khaleelidea.webnode.com

www.khaleelidea.webnode.com

తరచుగా అడిగే ప్రశ్నలకు జవాబులు

| వరుస సంఖ్య | ప్రశ్న | జవాబు |
|---|---|---|
| 01 | భార్య/ భర్తలు ఉద్యోగస్తులైనపుడు, ఒకరు ప్రీమియం చెల్లిస్తే సరిపోతుందని ఉత్తర్వులలో వున్నది. కాని ఇద్దరి తల్లిదండ్రులను ఆదారితులుగా దరఖాస్తులో పొందుపరిచే అవకాశమున్నదా ? 104 టోల్ నెంబరు వారు మాత్రము ఇద్దరి తల్లిదండ్రులను ఆదారితులుగా పేర్కొనవచ్చునని చెప్పారు. | దంపతులిద్దరూ ఉద్యోగులు / పెన్షనర్లు ఐన పక్షంలో ఒక్కరే ఎన్రోలై ప్రీమియం చెల్లిస్తారు. రెండవ వారు ఎన్రోల్ ఐన వారికి ఆధారితులవుతారు. వారిలో ఎవరు ఎన్రోల్ చేసుకొని ప్రీమియం చెల్లిస్తున్నారో వారి తల్లి తండ్రులను మాత్రమే (వారిపై జీవనభృతికి ఆధార పడియున్న పక్షంలో) ఆధారితులుగా దరఖాస్తులో పొందుపరిచే అవకాశమున్నది. |
| 02. | కొందరు ఉద్యోగుల తల్లి లేదా తండ్రికి రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్డు యున్నది. కొందరికి తెల్ల రేషన్ కార్డు యున్నది. మరికొందరికి వృద్ధాప్య పెన్షన్ వస్తుంది. ఇటువంటి వారిని ఆదారిథులుగా హెల్త్ కార్డులో చేర్చవచునా? లేదా? | ప్రభుత్వము ద్వారా అమలుచేయబడుతున్న పథకాలకింద (రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్డు, తెల్ల రేషన్ కార్డు, వృద్ధాప్య పెన్షన్) లబ్ది పొందు తున్న వారిని ఆధారితులుగా చేర్చరాదు. |
| 03. | కొంత మంది ఉద్యోగుల తల్లి దండ్రులకు మైనరు పిల్లలున్నారు. వీరికి ప్రత్యేకంగా రేషన్ కార్డు యుంటుంది. ఇటువంటి తల్లి దండ్రులకు ఆధారితులుగా చేర్చుకో వచ్చునా ? | ఉద్యోగుల తల్లి దండ్రుల మైనరు పిల్లల ను (అనగా ఉద్యోగి తమ్ముళ్ళు చెల్లెళ్ళు) ఆధారితులుగా చేర్చ రాదు. |
| 04. | భార్యా భర్త లలో ఒకరి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి , రెండవ వారు ఆర్. టి .సి / కేంద్ర ప్రభుత్వ / బ్యాంకు / జీవిత భీమ ఉద్యోగిగా యుంటారు . ఇటువంటి వారిని హెల్త్ కార్డులో చేర్చవచ్చునా? | భార్యా భర్త లలో ఒకరు ఆర్. టి .సి / కేంద్ర ప్రభుత్వ / బ్యాంకు / జీవిత భీమా ఉద్యోగిగా 'ఆరోగ్య సేవలు' పొందు చున్న పక్షంలో వారిని ఆధారితులుగా చేర్చ రాదు. వారిని 'రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకంలో' చేర్చాలనుకుంటే వారు పై పథకాల పరిధి నుండి వైతోలగి నట్లు లిఖిత పూర్వక హామీ పత్రం జత చేయాలి. |
| 05. | మన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సరిహద్దు ప్రాంతములో పనిచేసేవారు ఇతర రాష్ట్రాల పట్టణాలలో నివాసం వుంటున్నారు వారి అడ్రసు పేర్కొనుటకు సాఫ్ట్ వేర్ లో ఇతర రాష్ట్రాల లోని పట్టణాల పేర్లు రావటం లేవు. ఏమి చేయాలి ? | రాష్ట్రాలను ఎంచుకొనే సదుపాయాన్ని అప్లికేషన్ లో పొందుపరచ దానికి చర్యలు తీసుకో బడుతున్నాయి. ఇతర రాష్ట్రాలలో ఉన్న లబ్ది దారులు తామున్న రాష్ట్రాన్ని ఎంచుకొని తమ చిరునామా పొందుపరచుకో వచ్చును. ఒక వారం సమయం లో పై సదుపాయం కల్పించబడుతుంది. |
| 06. | ఉద్యోగస్తులు ధరఖాస్తులను ఆన్ లైన్ చేయుటకు చివరి తేది ఏది ? ఏ నెల నుండి ప్రీమియం జీతాల నుండి మినహాయింపు చేస్తారు? | ఉద్యోగులు / పెన్షనర్లు ఆన్ లైన్ దరఖాస్తులు సమర్పించుకోడానికి చివరి తేది ఏదీ లేదు. అందరు ఉద్యోగులు / పెన్షనర్లు నమోదయ్యేవరకు కొనసాగే ప్రక్రియ. అయితే 04-12-2013 తేదీన పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి గారు తెలియ జేసి నట్లుగా ప్రస్తుతం అమలులో ఉన్నవైద్య ఖర్చుల |

www.khaleelidea.webnode.com

www.khaleelidea.webnode.com

| | | |
|---|---|---|
| | | రీయిమ్బర్స్మెంట్ 2014 జనవరి 1నుండి రద్దవుతుంది. మరియు, ఉద్యోగుల / పెన్షనర్ల జనవరి నెల వేతనాలు / పించన్ల నుండి ప్రీమియం వసూళ్లు ప్రారంభమవుతాయి. కావున పదవిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు / పెన్షనర్లు 31-12-2013 లోగా ఎన్రోల్ అవడం శ్రేయస్కరం. |
| 07. | ఉద్యోగస్తుల ఆరోగ్య పథకం దరఖాస్తులను ఆన్ లైన్ చేయునప్పుడు వచ్చే సందేహాలను రాజీవ్ ఆరోగ్య స్కీము (104) వారే నివృత్తి చేస్తారా ? ఇతరులెవరైనా యుంటార ? | సందేహాల నివృత్తి కొరకు www.ehf.gov.in వెబ్ సైట్ లోని 'తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానాలు' చూడండి. అందులోమీరు అడగదలచిన విషయాలకు సంబంధించిన సమాచారం లేకుంటే, మీరు 104 సేవాకేంద్రాన్ని సంప్రదించవచ్చును. అంతే గాక, పై వెబ్ సైట్ లో క్రింద వరుసలో ఉన్న 'సంప్రదించండి' అనే 'ట్యాబు' నొక్కితే ' అందులో 'కాంటాక్ట్ అజ్ ' అనే విండో ఓపెన్ అవుతుంది. అందులో ఇవ్వబడిన వ్యక్తులను ఫోన్ / మెయిల్ ద్వారా సంప్రదించ వచ్చును. |
| 08. | కొంత మంది డ్రాయింగ్ అధికారుల పరిధిలోని ఉద్యోగ వివరాలు వెబ్ సైట్ లో లేనప్పుడు అట్టి వివరాలను ఎవరు అప్ లోడ్ చేస్తారు? | ప్రతి డిపార్టుమెంటు యొక్క శాఖధి పతులు తమ తమ శాఖలలోని మంజూరైన మొత్తం పోస్టుల వివరాలు మరియు ఒక్కొక్క డ్రాయింగ్ ఆఫీసరు పరిధిలోని పోస్టుల వివరాలు టేబుల్స్ 1 మరియు 5 లలో ఇచ్చారు / ఇస్తున్నారు. ఏ పైన పోస్టులు పొందపరచ బడక పోతే, సంబంధిత శాఖాధిపతి ద్వారా అట్టి వివరాలు పంపే ఏర్పాటు చేసుకోవాలి. |
| 09. | మెడికల్ రీఇమ్బర్స్ మెంట్ స్కీం ఎప్పటి దాక అమల్లో వుంటుంది ? 6 నెలల దాకా ఉండాలనేది మా అభిప్రాయం .ఎన్ రోల్ మెంట్ ఆలస్యం అవుతున్నందున ఈ హెచ్ ఎస్ ప్రారంభం అ సమాంతరం గా ఏం.ఆర్ కుడా వుండాలి. | 04-12-2013 తీదీన పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి గారు తెలియ జేసి నట్లుగా ప్రస్తుతం అమలులో ఉన్నవైద్య ఖర్చుల రీయిమ్బర్స్మెంట్ 2014 జనవరి 1నుండి రద్దవుతుంది. మరియు, ఉద్యోగుల / పెన్షనర్ల జనవరి నెల వేతనాలు / పించన్ల నుండి ప్రీమియం వసూళ్లు ప్రారంభమవుతాయి. కావున పదవిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు / పెన్షనర్లు 31-12-2013 లోగా ఎన్రోల్ అవడం శ్రేయస్కరం. |

www.khaleelidea.webnode.com